జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
ఆదివారం 19 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

## ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, జనవరి 18 : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర అధికారిక కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉన్నందున ఈ నెల 20వ తేదీ సోమవారం రోజున జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు. తిరిగి జనవరి 27వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా ప్రజావాణి కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు
# ఇతర పథకాలు వర్తింపు



### - కలెక్టర్లతో వీ.సీలో మంత్రులు, సీ.ఎస్ వెల్లడి
### - ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారు గ్రామ సభలలో అర్జీలు సమర్పించవచ్చని స్పష్టీకరణ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, జనవరి 18: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలను రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి వర్తింపజేస్తామని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. శనివారం రాత్రి రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఆహార భద్రత (రేషన్) కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతర ప్రక్రియగా అమలు చేయడం జరుగుతుందని మంత్రులు స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఆయా పథకాల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని గుర్తు చేశారు. వాటికి సంబంధించి ప్రతి రెవెన్యూ గ్రామంలో అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని అన్నారు. ఇంకనూ ఎవరైనా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాల కోసం దరఖాస్తు చేసుకోనట్లయితే, అలాంటి వారు కూడా ప్రస్తుతం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామ సభలలో కూడా అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు. వీలుపడని వారు ప్రజాపాలన సేవా కేంద్రాలలో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు అందించవచ్చని సూచించారు. ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలిస్తూ, అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వం ఆయా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తుందని మంత్రులు స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అనుమానాలకు లోను కావాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా రేషన్ కార్డులు, ఇతర పథకాల కోసం తెల్ల కాగితాలపై వచ్చిన దరఖాస్తును సైతం పరిశీలించి, అర్హులకు ప్రయోజనం చేకూరుస్తామని వెల్లడించారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి కూడా సంక్షేమ పథకాలు వర్తింపజేసే కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతూనే వుంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇటీవల జరిపించిన సామాజిక, ఆర్థిక సర్వేలోనూ రేషన్ కార్డులు అవసరం ఉన్న కుటుంబాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. తమకు ఆహార భద్రత కార్డు రాలేదని ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, ఇతర పథకాలు అందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు వివరించారు. ఆయా సంక్షేమ పథకాల కింద దరఖాస్తులు చేసుకునే వారి నుండి అర్జీలు స్వీకరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు మంత్రులు, సీ.ఎస్ సూచించారు. ఎలాంటి గందరగోళం, తప్పిదాలకు తావు లేకుండా గ్రామ సభలు సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీ ఎస్ ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లై డీ.ఎం రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు




## నిజామాబాద్ పీఎంజే జ్యువెల్స్ నూతన స్టోర్ ప్రారంభం



## ఆటలతో శరీరదృఢత్వం.. జిల్లా జడ్జి సునీత కుంచల




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** పనివిధానంలో పడి ఆట,పాటలకు దూరం అయిన పరిస్థితుల బయటపడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. ఆటలతో శారీరక,మానసిక పునరుత్తేజానికి వీలు కలిగి శరీరదృఢత్వం చేకూరుతుందని ఆమె తెలిపారు. ని జామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ దినోత్సవాలలో భాగంగా న్యాయవాదు లు,న్యాయమూర్తుల క్రీడాక్రార్య క్రమాలను నిజామాబాద్ పాలిటెక్నిక్ గ్రౌండ్ లో శనివారం మొదటి రోజు న న్యాయవాదుల క్రికెట్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రతి వ్యక్తి ఏదొ ఒక పనిచేసి అలసిపోతాడని

# ధీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వ ధీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతి, యువకులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తూ ఉచిత వసతి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు డీడీయూ జీకేవై నిజామాబాద్ డైరెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. 4 నెలల కాల వ్యవధి కలిగిన డొమెస్టిక్ ఐటి హెల్ప్ డెస్క్ అటెండెట్ తో పాటు బేసిక్ కంప్యూటర్, డాట ఎంట్రీ కోర్సులకు ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. 18 నుంచి 30 సంవత్సరాలలోపు యువతి, యువకులు పదవ తరగతి పాసై ఉండాలని సూచించారు. ఆసక్తి కలిగిన యువతి, యువకులకు ఈ నెల 20న నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో గల ఎస్.వి.డిగ్రీ కళాశాలలో జరిగే కౌన్సిలింగ్ కు ఎస్సెస్సీ మెమో, ఇంటర్, కులం, ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో పాటు బ్యాంక్ పాస్ బుక్, 4 పాస్ పోర్టు సైజ్ ఫోటోలతో హాజరుకావాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, గ్రామీణ యువతి, యువకులకు ప్రాధాన్యం ఇస్తామని ప్రకటించారు. మరిన్ని వివరాలకు ఎస్వీ డిగ్రీ కాలేజిలో సంప్రదించాలని, సెల్. నంబర్ 9014569553, 6309785035, 7702963287 నంబర్లకు సంప్రదించాలన్నారు.

# భీమ్ గల్ సీఐగా సత్యనారాయణ గౌడ్ నియామకం




**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని భీమ్ గల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పొన్నం సత్యనారాయణ గౌడ్ ను నియమిస్తూ మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఆయనను ఇక్కడికి బదిలీ చేశారు. ఇది వరకు భీమ్ గల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేసిన నవీన్ ను అవినీతి ఆరోపణలు రావడంతో కమిషనరేట్ కు అటాచ్ చేసిన విషయం తెలిసిందే.

# రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** నిజామాబాద్ జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైసు అమ్ముకున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి కోరారు. జిల్లా వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్షుడు పెండోట అనిల్, కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారికి అరవింద్రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సుమారు 41 రైస్ మిల్లులు సుమారు రూ.417 కోట్ల సీఎంఆర్ను అమ్ముకున్నారన్నారు. తక్షణమే వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఖేలో భారత్ ఉత్సవాలను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే







**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ మహనీయుల జయంతుల సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆధ్వర్యంలో జీజీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఖేలో భారత్ ఉత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఇందూర్ లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు విద్యార్థుల్లో దేశభక్తి శారీరక,మానసిక దృఢత్వం పెంపొందించే విదంగా మహనీయుల జయంతి సందర్బంగా ఖేలో భారత్ పేరు తో విద్యార్థి పరిషత్ క్రీడా ఉత్సవాలు నిర్వహించడం అభినదనీయం అన్నారు. విద్యార్థులు, యువతరం నేడు మారకద్రవ్యలకు అలవాటు పడి ఉజ్వలమైన భవిష్యత్ అంధకారంలోకి వెళ్తుందని మారకద్రవ్యల మత్తు వదిలి మైదానంలోకి వచ్చి శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత పదేళ్ల నుండి క్రీడాకారులను ప్రోత్సాహిస్తుందని, ఖేలో ఇండియా పేరుతో ఎంతో మంది క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేల క్రీడాకారులకు మౌలిక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. మహనీయులు కలలు కన్న భారతదేశ అభివృద్ధిలో నేటి యువతరం కీలక పాత్ర పోషించాలని దేశం మనకు ఏమి ఇచ్చింది అనకుండా దేశానికి మనము ఏమి ఇచ్చాము అనే విదంగా జాతీయ పునర్నిర్మానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఇందూర్ ప్రముఖ్ రెంజర్ల నరేష్, విభాగ్ ఆర్గనైజషన్ సెక్రటరీ రాజ సాగర్, విభాగ్ కన్వినర్ శశి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు చిత్తశుద్ధితో పని చేయాలి అర్బన్ ఎమ్మెల్యే



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా కేంద్రం సుభాష్ నగర్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యానారాయణ జిల్లా వైద్య శాఖ అధికారులతో సమీక్షా నిర్వహించడం జరిగింది. అర్బన్ నియోజకవర్గంలో ఉన్న ఏడు ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటు ప్రజలకు కావలిసిన చికిత్స, మందులు అందించాలని సూచించారు. అర్బన్ లో బస్తీ దవాఖానాల తీరు పైన ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేసారు డాక్టర్స్, సిబ్బంది ఉన్నప్పటికీ దావఖనకు వచ్చే రోగులను పట్టించుకోవడం లేదని, మందులు ఇవ్వకుండా రికార్డులో మాత్రం లెక్కలు అధికంగా ఉండటం పై మండిపడ్డారు. ఈ మధ్య కాలంలో ఓ బస్తీ దవాఖాన తనిఖీ చేసిన అంశాలను గుర్తు చేసారు అటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని %ణవీడనూ% ను ఆదేశించారు. ప్రైమరి, బస్తీ దావఖానా సెంటర్ల డాక్టర్స్ చిత్త శుద్ధితో ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు, పేదలకు అందాల్సిన వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయి అని తెలియజేసారు. %ణవీడనూ% రాజశ్రీ గారు ప్రైమరి హెల్త్ సెంటర్ లో టాయిలెట్స్ మౌలిక సౌకర్యాల ఇబ్బంది ఉందని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురావడం జరిగింది, స్పందించిన ఎమ్మెల్యే గారు వీలైనంత త్వరలో వాటిని పరిష్కరిస్తాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ %ణవీడనూ% అంజన, %ణూూ% డా. నాగరాజు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆటలతో శరీరదృఢత్వం.. జిల్లా జడ్జి సునీత కుంచల





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** పనివిధానంలో పడి ఆట,పాటలకు దూరం అయిన పరిస్థితుల బయటపడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. ఆటలతో శారీరక,మానసిక పునరుత్తేజానికి వీలు కలిగి శరీరదృఢత్వం చేకూరుతుందని ఆమె తెలిపారు. ని జామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ దినోత్సవాలలో భాగంగా న్యాయవాదు లు,న్యాయమూర్తుల క్రీడాక్రార్య క్రమాలను నిజామాబాద్ పాలిటెక్నిక్ గ్రౌండ్ లో శనివారం మొదటి రోజు న న్యాయవాదుల క్రికెట్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రతి వ్యక్తి ఏదొఒక పనిచేసి అలసిపోతాడని క్రీడలతో అలసటను,శారీరక శ్రమను మరిచి నూతనోత్తేజాన్ని చేకూర్చుకుంటాడని ఆమె పేర్కొన్నారు. న్యాయవాదులు, న్యాయమూర్తులు వారివారి వృత్తులలో ఎంతో ఒత్తిడికి లోనవుతారని, ఆటలతో అవన్నీ దూరం అవుతాయని అన్నారు. బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ డెబ్బై ఐదవ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ రకాల క్రీడలను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రతి వారిలో ఉన్న క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించే వెలుసుబాటు క్రీడాపోటీలతో బయటపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ మాట్లాడుతూ ఆడుతూ పాడుతూ ఆటలాడితే వచ్చేది వెల కట్టలేని ఆనందమేనని అన్నారు. కార్యక్రమంలో అదనపు జిల్లాజడ్జి శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు, జూనియర్ సివిల్ జడ్జి హరి కుమార్, బార్ ఉపాధ్యక్షుడు రాజు,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి సురేష్ దొన్పల్,క్రీడల కార్యదర్శి పిల్లి శ్రీకాంత్, కోశాధికారి దీపక్ ,న్యాయవాదులు మానిక్ రాజు,కవిత రెడ్డి,ఎర్రం విగ్నేష్,రణదీశ్,రవి ప్రసాద్, తుకారాం,తదితరులు పాల్గొన్నారు..క్రికెట్ పోటీలలో విజేత ప్రెసిడెంట్ లెవెన్..మొత్తం నాలుగు జట్లు పాల్గొనగా ఎ టీం మొత్తం పదిహేను ఓవర్లకు 133 పరుగులు చేశారు. తరువాత బ్యాటింగ్ చేసిన బి టీం 14ఓవర్లలోనే 134 పరుగులు చేసి విజయం సాధించింది. సి టీం మొదట బ్యాటింగ్ చేసి 8 వికెట్లు నష్టపోయి 152 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్ చేసిన డి టీం 151 పరుగులు మాత్రమే చేసి పరాజయం పాలయ్యారు. ఫైనల్ కు చేరిన ఎ టీం, సి టీం చేరుకొన్నాయి. జగన్ మోహన్ గౌడ్ నాయకత్వంలోని ఎ టీం మొత్తం15 ఓవర్లకు రెండు వికెట్లు నష్టపోయి 187 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్ దిగిన తులసి దాస్ కెప్టెన్సీ లోని సి టీం 15 ఓవర్లలో నాలుగు వికెట్లు నష్టపోయి 183 పరుగులు మాత్రమే చేసి ఎ టీం చేతిలో ఓటమిపాలుఅయింది.



# నిజామాబాద్ పీఎంజే జ్యువెల్స్ నూతన స్టోర్ ప్రారంభం










**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ప్రముఖ ఆభరణాల సంస్థ పీఎంజే జ్యువెల్స్ నూతన షోరూంను నగరంలోని హైదరాబాద్ రోడ్డులో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా,పీఎంజే జ్యువెల్స్ నిజామాబాద్ స్టోర్స్ హెడ్ వడ్నాల కమల్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడారు. నిజామాబాద్‌లోకి పీఎంజే జ్యువెల్స్ విస్తరించడం ఆనందంగా ఉందన్నారు. నాణ్యత,చేతిపనుల పట్ల వారి నిబద్ధత ప్రశంసనీయమని పొగిడారు. ఈ కొత్త స్టోర్ నిజామాబాద్‌తో పాటు చుట్టుపక్కల ప్రజలకు అధ్భుతమైన ఆభరణాల షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందని,ఈ ఆసక్తిని మరింత పెంచుతుందని తెలిపారు. మహేశ్వరం మధన్ కుమార్,వడ్నాల కమల్ మాట్లాడుతూ పీఎంజే జ్యువెల్స్ ప్రసిద్ధి చెందిన రిటైల్ షాపింగ్ చేసే సమయంలో వ్యక్తిగతీకరించిన ఆతిథ్యాన్ని అనుభవించడానికి తాము ప్రతి ఒక్కరినీ స్వాగతిస్తున్నామన్నారు. నిజామాబాద్‌లోని పీఎంజే జ్యువెల్స్ కొత్త స్టోర్ సైతం ఇన్ని సంవత్సరాలుగా కొనసాగిస్తున్న ఘనమైన వారసత్వాన్ని ప్రతిధ్వనిస్తుందని అన్నారు. దక్షిణ భారతదేశంతో పాటు యూఎస్ఏ అంతటా విస్తరించి ఉన్న స్టోర్ల వృద్ధిలో ఈ నూతన చేరిక దూకుడుగా ముందుకు సాగుతున్న ఈ బ్రాండ్ యొక్క విస్తరణ ప్రణాళికల నుప్రతిబింబిస్తుందని తెలిపారు.

# చివరి బల్దియా సమావేశం రసాభాస

## ప్రజా సమస్యలపై చర్చకు పట్టు
## చర్చ ఏమి లేకుండానే
## ధన్యవాదాల తీర్మాణంతో ముగింపు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ నగర పాలక సంస్థ చివరి కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. ఎలాంటి తీర్మాణాలు చేయకుండా సమావేశం ముగించడం పట్ల బిఆర్ఎస్,బిజెపి కాంగ్రెస్ పార్టీలకు సంబంధించిన కార్పొరేటర్లు మేయర్ నీతు కిరణ్,కమిషనర్ దిలీప్ కుమార్ చాంబర్ ల ముందు ఆందోళనకు దిగారు. పోలీసుల బందోబస్తు మధ్య సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించడంతో కార్పొరేటర్లు నిరసనకు దిగారు. ప్రధానంగా చివరి సమావేశంలో ఎలాంటి చర్చ జరగపోవడంపై కార్పొరేటర్లు మేయర్ కమిషనర్ తీరు పట్ల మండిపడ్డారు. అంతకు ముందు గత ఐదేళ్ల బల్దియా పాలనపై నివేదకను స్వయంగా మేయర్ చదివి వినిపించారు. ఎలాంటి తీర్మాణాలు చేయకుండానే సమావేశం జరిపినట్లు మమా అనిపించారు. రోడ్లపై కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగించే వారిపై మున్సిపల్ సిబ్బంది,పోలీసులు వేదించడం దారుణమని వీటిని అడ్డుకోకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. ఎలాంటి తీర్మానాలు ప్రవేశపెట్టకుండా కౌన్సిల్ సమావేశాన్ని ఎలా



బహిష్కరిస్తారంటూ ప్రశ్నించారు. ఎజెండాపై చర్చ జరగాలని బీజేపీ నిరసన వ్యక్తం చేశారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చివరి జనరల్ బాడీ సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చ జరగాలని బీజేపీ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. సమావేశాన్ని అర్థాంతరంగం ముగించడంతో వారు నేలపై కూర్చుండి నిరసన తెలిపారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి సమస్యలపై చర్చించకపోవడం సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు. అలాగే ఎంఐఎం కార్పొరేటర్ల ఆధ్వర్యంలో వీధి వ్యాపారుల కోసం నిరసన తెలిపారు. నిజామాబాద్ నగరంలోని అంగడి బజార్ లో వీధి వ్యాపారుల విక్రయాలకు కౌన్సిల్ లో తీర్మాణం చేయాలని కార్పొరేటర్లు పట్టుబట్టారు. ఎంఐఎం పార్టీకి చెందిన కౌన్సిలర్లు మేయర్ చాంబర్ ఎదుట నేలపై కూర్చుండి నిరసన తెలిపారు. నగరంలో ఫుట్ పాత్ లను కబ్జాలు చేసి దందాలు నిర్వహిస్తుంటే పట్టించుకోని మున్సిపల్,పోలీసులు వీధి వ్యాపారులపై జులం ప్రదర్శిస్తున్నారని నిరసన తెలిపారు. పేదలు తమ పొట్టకూటి కోసం విక్రయాలు చేస్తుంటే అడ్డుకోవడం ఏంటని ఆందోళన వ్యక్తం చేశారు.

